తెలంగాణ విమోచన ఉద్యమ సమితి సమావేశం ఎప్పుడు జరిగింది?

గ్రూప్స్ ప్రత్యేకం

తెలంగాణ ఉద్యమ చరిత్ర

మార్చి 28 తరువాయి

17. 1969 రెడ్డీ హాస్టల్ సదస్సుకు సంబంధించి కింది వాటిలో సరైనది?
1. ఈ సదస్సుకు అధ్యక్షత వహించింది సదాలక్ష్మి
2. ఈ సదస్సు తీర్మానంలో భాగంగా 1969, ఏప్రిల్ 9లోగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు
3. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర మ్యాప్‌ను ఆవిష్కరించింది మల్లికార్జున్
4. ఈ సదస్సులో క్విట్ తెలంగాణ అనే నినాదాన్ని కాళోజీ నారాయణరావు ఇచ్చారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 4 సరైనవి డి) 1, 2, 3, 4
జవాబు : ఎ

వివరణ : రెడ్డీ హాస్టల్ సదస్సు
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లక్ష్యంగా 1969, మార్చి 8, 9 రెండు రోజులు హైదరాబాద్‌లోని హాస్టల్‌లో తెలంగాణ సదస్సును నిర్వహించారు
- ఈ సదస్సుకు అధ్యక్షత వహించింది – సదాలక్ష్మి
- ఈ సదస్సుకు ప్రారంభోపన్యాసం చేసింది – ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ రావాడ సత్యనారాయణ
- ఈ సదస్సులో ప్రసంగించిన ముఖ్యవక్తలు
. వందేమాతరం రామచంద్రరావు ఎస్‌బీ గిరి
. మల్లికార్జున్, శ్రీధర్ రెడ్డి
. వై రామ్మూర్తి నాయుడు
(హైదరాబాద్ మాజీ మేయర్)
. మేయర్ రంగస్వామి (రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్)

తీర్మానాలు
- ప్రత్యేక తెలంగాణ తప్ప మరొకటి అంగీకరించేది లేదు
- ప్రత్యేక తెలంగాణ ఏర్పడే వరకు విద్యార్థులు నిరవధిక సమ్మె చేయాలి
- సదస్సుకు హాజరైన దాదాపు 30 వేల మంది ప్రజల చేత ప్రత్యేక తెలంగాణను సాధించి తీరుతామని ప్రతిజ్ఞ చేయించారు
- ఏప్రిల్ 9లోగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సదస్సు తీర్మానించింది

18. 1969 తెలంగాణ ఉద్యమ తొలి అమరజీవి, 17 సంవత్సరాల శంకర్ ఎలా, ఎక్కడ మరణించాడు?
ఎ. ఖమ్మంలో ఆమరణ నిరాహార దీక్ష పిలుపులో
బి. ఖమ్మంలో జరిగిన పోలీసు కాల్పుల్లో
సి. హైదరాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో
డి. వరంగల్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో
ఇ. సదాశివపేటలో జరిగిన పోలీస్ కాల్పుల ఘటనలో జవాబు : ఇ

వివరణ :
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన 1969, ఆందోళనపై మునుపటి కథనం కొనసాగింపుగా జీవో 36పై ఈ కథనం ఉంది.
- 1969 ఆందోళనలో మొదటి అమరవీరుడు
- 1969, జనవరి 24న ఆందోళనలో భాగంగా సదాశివపేటలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌ను విద్యార్థుల బృందం ఘెరావ్ చేసింది. దీనికి ప్రతిస్పందనగా పోలీసులు కాల్పులు జరిపారు. ఇందులో పలువురు విద్యార్థులు గాయపడ్డారు, వారిలో ఇద్దరు – శంకర్, కృష్ణ – చికిత్స పొందుతూ మరణించారు
- కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజూరాబాద్‌లో ఆంధ్రా ఉద్యోగులపై తెలంగాణ ఆందోళకారులు ఘెరావ్ చేశారు. తెలంగాణ మంత్రికి ఖమ్మం విద్యార్థులు కంకణాలు సమర్పించారు.
- జంటనగరాల్లోని వివిధ ప్రభుత్వ సంస్థల బోర్డుల్లో ఆంధ్రా అనే పదానికి నల్ల రంగు వేశారు. ఆంధ్రా మహిళా సభ పేరును తెలంగాణ మహిళా సభగా మార్చాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి యాజమాన్యాన్ని అభ్యర్థించారు.
- 1969, జనవరి 25న విద్యార్థుల జేఏసీ నిరసనకు పిలుపునిచ్చారు. దీంతో ఉస్మానియా యూనివర్సిటీ వీసీ క్యాంపస్, కాలేజీలను మూసివేయాలని ఆదేశించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాలలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు హాజరై ఆందోళన సభను ఏర్పాటు చేశారు. సదాశివపేటలో 144 సెక్షన్ విధించారు.
- జీవో 36లో పేర్కొన్న విధంగా తెలంగాణ మిగులు నిధులను అంచనా వేయడానికి కాగ్ కుమార్ లలిత్‌ను హైదరాబాద్‌కు పంపింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా ఆంధ్రాలో ఆందోళనలు జరిగాయి. తెలంగాణలో ఆంధ్రా వారిపై దాడులు జరగడం వల్ల రాజధానిని విజయవాడగా మార్చాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.
- ఆంధ్రాలో ఆందోళనకారులు ఆంధ్రా నుంచి తెలంగాణకు వెళ్లే వ్యాన్స్, బస్సులకు రంగులు వేసి నినాదాలు చేశారు.

1. ఆంధ్రా ప్రజల హక్కులను కాపాడండి
2. రాజధానిని విజయవాడకు మార్చండి
3. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం లేదు
- శంకర్ 1969 ఆందోళనలో మొదటి అమరవీరుడు.

అతని మరణంపై స్పందనలు :
- హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని విపక్ష సభ్యులు శంకర్‌కు సంతాప తీర్మానాన్ని ఆమోదించాలని కోరగా, దాన్ని ఆమోదించకపోవడంతో వారు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.
- శంకర్ మృతికి సంతాపంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు 2 నిమిషాలు మౌనం పాటించి, రాష్ట్ర సాధన కోసం తెలంగాణ 2వ అధ్యాయం ప్రారంభమైందని విద్యార్థి జేఏసీ ప్రకటించింది.
- 1969, మార్చి 1న తెలంగాణకు చెందిన విద్యార్థి ప్రతిపాదనలు, ఇతర ప్రముఖులతో సమావేశం నిర్వహించనున్నట్లు విద్యార్థి నాయకుడు మల్లికార్జున్ ప్రకటించారు.
- కేటీపీఎస్‌లోని 200 మంది నాన్ ముల్కీ ఉద్యోగులను ఆంధ్రాకు బదిలీ చేశారు. పోటు కృష్ణమూర్తి 14 రోజుల నిరాహార దీక్ష విజయవంతం అయ్యిందనడానికి ఈ బదిలీ సూచన.
- గుంటూరు జిల్లాలో జరిగిన ఆందోళనలో పోలీసుల కాల్పుల్లో ఓ విద్యార్థి మృతి చెందాడు. ఆంధ్రాలో పలు చోట్ల మర్రి చెన్నారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.
- 1969, జనవరి 28న తెలంగాణ విమోచన ఉద్యమ సమితి సమావేశం వరంగల్‌లో జరిగింది. సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు
1. సీఎం రాజీనామా చేయాలి
2. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి
- 1969, జనవరి 29: తెలంగాణలో కొన్ని చోట్ల షూట్ ఎట్ సైట్ ఆర్డర్లు జారీ అయ్యాయి. నల్లగొండ జిల్లాలో ఆంధ్రులపై దాడులు జరుగుతున్నాయని ఆంధ్రా పత్రికల్లో వచ్చిన కథనాలను కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఖండించారు.
- ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్యార్థులను హాస్టళ్ల నుంచి ఖాళీ చేయించారు. దీంతో ఆందోళనకు గురైన మల్లికార్జున్ విద్యార్థులను తరగతులకు హాజరు కావాలని కోరారు. అయితే విద్యార్థులు నిరాకరించి మల్లికార్జున్‌ను ఒప్పించి సమ్మె కొనసాగించారు.

19. కింది వాక్యాలను పరిశీలించండి.
1. ప్రత్యేక తెలంగాణను కోరిన తొలి రాజకీయ పార్టీగా 'స్వతంత్ర పార్టీ' చరిత్రలో నిలిచింది
2. గౌతు లచ్చన్న ఆంధ్రా ప్రాంతానికి చెందినవాడు
3. గౌతు లచ్చన్న అధ్యక్షతన సమావేశమైన స్వతంత్ర పార్టీ కార్యవర్గం 'ప్రత్యేక తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ
జవాబు : డి

వివరణ :
- ప్రత్యేక తెలంగాణను కోరిన తొలి రాజకీయ పార్టీగా 'స్వతంత్ర పార్టీ'
- గౌతు లచ్చన్న అధ్యక్షతన సమావేశమైన స్వతంత్ర పార్టీ కార్యవర్గం 'ప్రత్యేక తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది
- గౌతు లచ్చన్న ఆంధ్రా ప్రాంతానికి చెందినవాడు

20. 1971 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన తెలంగాణ ప్రజాసమితి (టీపీఎస్) అభ్యర్థులను వారి నియోజకవర్గాలతో జతపరచండి.

నియోజకవర్గం	గెలిచిన టీపీఎస్ అభ్యర్థి
1. మహబూబ్ నగర్	ఎ. ఎం. భీష్మదేవ్
2. నాగర్ కర్నూల్	బి. జే రామేశ్వరరావు
3. సికింద్రాబాద్	సి. ఎం.ఎం. హషీం
4. పెద్దపల్లి	డి. వీ తులసీరాం
5. నల్లగొండ	ఇ. కే రామకృష్ణారెడ్డి
6. కరీంనగర్	ఎఫ్. ఎం సత్యనారాయణరావు

ఎ) 1-బి, 2-ఎ, 3-డి, 4-ఎఫ్, 5-సి, 6-ఇ
బి) 1-ఎ, 2-ఇ, 3-సి, 4-డి, 5-బి, 6-ఎఫ్
సి) 1-సి, 2-బి, 3-ఎ, 4-ఇ, 5-ఎఫ్, 6-డి
డి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఎఫ్, 6-ఇ
జవాబు : డి

వివరణ :
1. మహబూబ్ నగర్ – జే రామేశ్వరరావు
2. నాగర్ కర్నూల్ – ఎం. భీష్మదేవ్
3. సికింద్రాబాద్ – ఎం.ఎం. హషీం
4. పెద్దపల్లి – వీ తులసీరాం
5. నల్లగొండ – కే రామకృష్ణారెడ్డి
6. కరీంనగర్ – ఎం సత్యనారాయణరావు
7. వరంగల్ – ఎన్ బీ గిరి
8. మెదక్ – మల్లికార్జున్
9. హైదరాబాద్ – జీ ఎస్ మేల్కోటే
10. సిద్దిపేట – జీ వెంకటస్వామి

21. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
1. 1969, జనవరి 28న కాళోజీ నారాయణరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ విమోచన ఉద్యమ సమితి సదస్సు జరిగింది.
2. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని తీర్మానాలు చేశారు
3. ఈ సదస్సు అధ్యక్షత వహించింది కాళోజీ నారాయణరావు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3
జవాబు : బి

వివరణ :
తెలంగాణ విమోచనోద్యమ సమితి
- జనవరి 28న కాళోజీ నారాయణ రావు ఆధ్వర్యంలో వరంగల్‌లో 'తెలంగాణ విమోచన ఉద్యమ సమితి' సదస్సు జరిగింది
- ఈ సదస్సుకు అధ్యక్షత వహించింది నారాయణరావు – కాళోజీ
- ఈ సదస్సు తీర్మానాలు
– ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి
– రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి

22. 1969 ఉద్యమంలో తొలి అమరుడు ఎవరు?
ఎ. శంకర్ బి. కృష్ణ
సి. రవీంద్రనాథ్ డి. రాజు
జవాబు : ఎ

వివరణ : ఉద్యమంలో తొలి అమరుడు శంకర్
- 1969, జనవరి 24న సదాశివపేటలో హైస్కూల్ విద్యార్థులు జై తెలంగాణ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు
- ఈ ఊరేగింపుపై పోలీసులు కాల్పులు జరపగా శంకర్, కృష్ణ అనే యువకులకు తూటాలు తగిలి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో వారిని గాంధీ ఆస్పత్రిలో చేర్చారు.
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శంకర్ (19 సం.ల యువకుడు) జనవరి 25న, కృష్ణ ఫిబ్రవరి 10న మరణించారు.
- శంకర్ చేనేత పారిశ్రామిక కుటుంబానికి చెందిన నరసప్ప కుమారుడు.
- శంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

సెక్యూరిటీ పేపర్ మిల్‌లో...

నర్మదాపురంలోని సెక్యూరిటీ పేపర్ మిల్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** సెక్యూరిటీ ఆఫీసర్, కన్సల్టెంట్, మెడికల్ ఆఫీసర్
- **విభాగాలు:** సెక్యూరిటీ, సివిల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 30
- **వెబ్‌సైట్:**http://spmnarmadapuram.spmcil.com

ఆర్మీలో...

ఇండియన్ ఆర్మీలో అగ్నిపథ్ స్కీంలో భాగంగా అగ్నివీర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **పోస్టులు:** అగ్నివీర్– జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్‌మ్యాన్, ఉమెన్ జనరల్ డ్యూటీ
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 10
- **వెబ్‌సైట్:** www.joinindianarmy.nic.in

ఇస్రోలో..

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) పరిధిలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 3
- **పోస్టులు:** పీజీటీ, ప్రైమరీ టీచర్, సబ్ ఆఫీసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 9
- **వెబ్‌సైట్:** https://www.vssc.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

● గ్రూప్స్,గ్రూప్-డి : జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

అక్రమ అరెస్ట్‌ల నుంచి రక్షణ పొందేహక్కును ఏ ఆర్టికల్ కల్పిస్తుంది?

మార్చి 22 తరువాయి

112. 10 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల్లోపు మహిళలను వయస్సుతో సంబంధం లేకుండా ఆలయంలోకి అనుమతించాల్సిందేనని 2018లో శబరిమలై కేసుగా పేరొందిన కింది కేసు నందర్భంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దాన్ని గుర్తించండి.
ఎ) అనురాగ్ మీర్జా vs స్టేట్ ఆఫ్ కేరళ కేసు
బి) పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ vs స్టేట్ ఆఫ్ కేరళ కేసు
సి) ఇండియన్ యంగ్‌లాయర్స్ అసోసియేషన్ vs స్టేట్ ఆఫ్ కేరళ కేసు
డి) రూథర్ అమ్మే vs స్టేట్ ఆఫ్ కేరళ కేసు

113. వివాహేతర సంబంధం నేరమని పేర్కొంటున్న ఐపీసీలోని సెక్షన్ 497 చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు ఏ కేసు నందర్భంగా కీలకమైన తీర్పునిచ్చింది.
ఎ) జోసెఫ్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి) అఖిల్ మిశ్రా vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
సి) కేదరీనాథ్ vs స్టేట్ ఆఫ్ పశ్చిమ బెంగాల్ కేసు
డి) నాడీవర్మన్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

114. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని 2018 లో చేర్చిన సెక్షన్ 18 (ఎ) ప్రకారం కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
ఎ. ప్రభుత్వ ఉద్యోగిని అరెస్ట్ చేయాలంటే అపాయింట్‌మెంట్ ఆధారిత అనుమతి తప్పనిసరి
బి. కేసు నమోదైన వెంటనే ప్రాథమిక విచారణ లేకుండా అరెస్ట్ చేయవచ్చు
సి. క్రిమినల్ కేసు నమోదుకు ఎలాంటి ప్రాథమిక విచారణ అవసరం లేదు
డి. వ్యక్తులను అరెస్ట్ చేయడానికి ముందస్తు అనుమతి అవసరం లేదు
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, సి, డి డి) బి, సి, డి

115. గోప్యతా హక్కుకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.
ఎ. గోప్యతా హక్కుపై న్యాయస్థానంలో పిటీషన్లు వేసినవారు – పుట్టస్వామి, శాంతసిన్హా
బి. ఆధార్ పథకాన్ని సవాల్ చేస్తూ గోప్యతా హక్కును ప్రాథమిక హక్కుగా ప్రకటించాలని పుట్టస్వామి, శాంతసిన్హా కోరారు
సి. 2017, ఆగస్ట్ 24న 9మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం గోప్యతా హక్కుపై ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది
డి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం గోప్యత అనేది జీవించే హక్కులో అంతర్భాగం
ఎ) ఎ, సి, డి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, బి, డి డి) ఎ, బి, సి

116. గంగా, యమునా నదులకు ప్రాణమున్న జీవుల హోదా కల్పిస్తూ 2017లో తీర్పునిచ్చిన న్యాయస్థానాన్ని గుర్తించండి.
ఎ) సుప్రీంకోర్టు
బి) అలహాబాద్ హైకోర్టు
సి) ఉత్తరాఖండ్ హైకోర్టు
డి) కలకత్తా హైకోర్టు

117. సుప్రీంకోర్టు ఇచ్చిన వివిధ తీర్పుల్లోని సారాంశానికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
ఎ. రతీనాం నాగభూషణ్ పట్నాయక్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో
బి. జ్ఞానకౌర్ vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో ఆత్మహత్య ప్రాథమిక హక్కు కాదని పేర్కొన్నది
సి. వెంకటేశ్ vs స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో ఆత్మహత్య చేసుకోవడం ప్రాథమిక హక్కు అని పేర్కొంది
డి. దులాల్ vs స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో మర్యాదగా జీవించడం, మర్యాదగా మరణించడం అనేవి జీవించే హక్కులో అంతర్భాగం అని పేర్కొంది
ఎ) ఎ, బి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, సి, డి

118. 2011లో జీవించే హక్కును ఉల్లంఘిస్తున్న కారణంగా ఎండోసల్ఫన్ అనే క్రిమి సంహారక మందును నిషేధించాలని ఏ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నిరాహార దీక్ష చేశారు?
ఎ) మధ్యప్రదేశ్ – దిగ్విజయ్ సింగ్
బి) బీహార్ – లాలూ ప్రసాద్ యాదవ్
సి) తమిళనాడు – కరుణానిధి
డి) కేరళ – అచ్యుతానంద

119. ఆహారపు హక్కును ఆర్టికల్ 21లో అంతర్భాగంగా ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు ఏ కేసు నందర్భంగా 2000 సంవత్సరంలో గుర్తించింది?
ఎ) కామన్‌కాజ్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి) పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
సి) గౌరవ్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి) రంగనాథ్ మిశ్రా vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

120. ఏ కేసు నందర్భంగా 1997లో సుప్రీంకోర్టు మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టే బాధ్యతను వారు పనిచేస్తున్న యజమానులపై ఉంచుతూ మార్గదర్శకాలను వెలువరించింది?
ఎ) విశాఖ స్వచ్ఛంద సంస్థ vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు
బి) చంద్రభాను vs స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర
సి) కిరణ్ సింగ్ vs స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసు
డి) పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

121. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
ఎ. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కును అమలు చేస్తున్న 135వ దేశం – భారతదేశం
బి. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు గీతాన్ని రచించింది – జావేద్ అక్తర్
సి. ప్రస్తుత విద్య అనేది రాష్ట్ర జాబితాలో కొనసాగుతుంది
డి. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా హక్కు పల్లవి – టన్ టన్ టన్ సునో ఘంటీ బజే స్కూల్‌కీ
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, డి

122. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
ఎ. మొదటి జాతీయ విద్యావిధానం 1968లో రూపొందించారు
బి. రెండో జాతీయ విద్యావిధానం 1986లో రూపొందించారు
సి. మూడో జాతీయ విద్యావిధానం 2020లో రూపొందించారు
డి. నాలుగో జాతీయ విద్యావిధానం 2026లో రూపొందించారు
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, సి, డి డి) బి, సి, డి

123. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
ఎ. నూతన విద్యావిధానంపై అధ్యయనం కోసం 2016, మే 27న టీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం కమిటీని ఏర్పాటు చేశారు
బి. నూతన విద్యావిధానంపై అధ్యయనం కోసం 2019, మే 31న కే కస్తూరి రంగన్ కమిటీని ఏర్పాటు చేశారు
సి. నూతన విద్యావిధానంపై సమీక్షకు సుబ్రహ్మణ్యస్వామి ఆధ్వర్యంలో పార్లమెంటరీ స్థాయి సంఘాన్ని 2020, జూన్ 11న ఏర్పాటు చేశారు
ఎ) ఎ, సి బి) ఎ, బి
సి) బి, సి డి) ఎ, బి, సి

124. మూడో జాతీయ విద్యావిధానం 2020 లోని అంశాన్ని గుర్తించండి.
ఎ. మానవ వనరుల మంత్రిత్వ శాఖ పేరును విద్యాశాఖగా మార్చాలి
బి. దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యకు ఒకే విధంగా కరికులం ఉండాలి
సి. జీడీపీలో విద్యకు 6 శాతం నిధులు కేటాయించాలి
డి. 3 నుంచి 21 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి విద్య తప్పనిసరి చేయాలి
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి, డి
సి) బి, సి, డి డి) ఎ, బి, సి, డి

125. ప్రస్తుతం అమల్లో ఉన్న 10+2+3 విద్యావిధానం స్థానంలో 2020 – నూతన విద్యావిధానం దేన్ని ప్రవేశపెట్టాలని సూచించింది?
ఎ) 5+3+4+3 బి) 5+5+3+2
సి) 5+2+5+3 డి) 5+3+3+4

126. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాల నుంచి రక్షణ పొందేహక్కును వ్యక్తులకు కల్పిస్తుంది?
ఎ) ఆర్టికల్ 21 బి) ఆర్టికల్ 22
సి) ఆర్టికల్ 23 డి) ఆర్టికల్ 24

127. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
ఎ. ఆర్టికల్ 22 (1) – వ్యక్తుల అరెస్ట్‌కు కారణం తెలియజేయాలి
బి. ఆర్టికల్ 22 (2) – అరెస్ట్ అయిన వ్యక్తిని 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి
సి. ఆర్టికల్ 22 (3) – శత్రుదేశాలకు చెందిన వారికి పీడీ చట్టం ప్రకారం అరెస్ట్ అయిన వారికి ఆర్టికల్స్ 22 (1), (2)లో పేర్కొన్న రక్షణలు వర్తించవు

ఆర్.ఆర్.బి, గ్రూప్స్ ప్రత్యేకం

పాలిటీ

డి. ఆర్టికల్ 22 (4) – సలహాబోర్డ్ అనుమతి లేకుండా వ్యక్తిని 6 నెలల వరకు నిర్బంధించవచ్చు
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, డి
సి) ఎ, బి, సి, డి డి) ఎ, సి, డి

128. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
ఎ. దేశంలో పీడీ చట్టాలను రూపొందించే సర్వాధికారం పార్లమెంటుకు ఉంది
బి.PREVENTIVE DETENTION అంటే వ్యక్తి నేరం చేస్తాడన్న అనుమానంతో ముందే నిర్బంధంలోకి తీసుకోవడం
సి.PUNITIVE DETEN TION అంటే నేరం నిరూపితమైన తర్వాత సంబంధిత వ్యక్తిని నిర్బంధించడం
డి. వ్యక్తి నిర్బంధం 24 గంటలకు మించి ఉంటే మేజిస్ట్రేట్ అనుమతి పొందాలి
ఎ) ఎ, బి, సి బి) బి, సి, డి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, సి, డి

129. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
ఎ. ఆర్టికల్ 22 (4)– సలహాబోర్డ్ అనుమతి లేనిదే 3 నెలలకు మించి ఏ వ్యక్తినీ నిర్బంధించరాదు
బి. ఆర్టికల్ 22 (5) – పీడీ చట్టం ప్రకారం అరెస్ట్ అయిన వ్యక్తికి అందుకు గల కారణాన్ని ప్రత్యేక చట్టం ప్రకారం మాత్రమే తెలియజేయాలి
సి. ఆర్టికల్ 22 (6) – ప్రజాప్రయోజనాల రీత్యా చట్టం ఉన్నప్పటికీ అరెస్ట్‌కు గల కారణాన్ని తెలియజేయాల్సిన అవసరం లేదు
డి. ఆర్టికల్ 22 (7) – సలహాబోర్డ్ అనుమతి లేనప్పటికీ పార్లమెంట్ ప్రత్యేక చట్టం ద్వారా 3 నెలలకు మించి ఒక వ్యక్తిని నిర్బంధంలో ఉంచవచ్చు
ఎ) ఎ, బి, డి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, సి డి) ఎ, బి, సి, డి

130. వివిధ చట్టాలు, అవి రూపొందించిన సంవత్సరాలకు సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.

ఎ. TADA	1. 1980
బి. NASA	2. 2002
సి. MISA	3. 1985
డి. POTA	4. 1971

ఎ) ఎ-2, బి-4, సి-3, డి-1
బి) ఎ-3, బి-1, సి-4, డి-2
సి) ఎ-3, బి-1, సి-2, డి-4
డి) ఎ-3, బి-4, సి-1, డి-2

131. 1950లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం రూపొందించిన PREVENTIVE DETENTION యాక్ట్‌ను ఎప్పుడు ఏ ప్రధానికాలంలో రద్దు చేశారు?
ఎ) 1969లో ఇందిరాగాంధీ
బి) 1977లో మొరార్జీదేశాయ్
సి) 1985లో రాజీవ్‌గాంధీ
డి) 1989లో వీపీ సింగ్

132. కింది చట్టాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
ఎ. టాడా (టీఏడీఏ) అంటే టెర్రరిస్ట్స్ డిస్రప్టివ్ యాక్టివిటీస్ ప్రివెంటివ్ యాక్ట్
బి. నాసా (ఎన్ఏఎస్ఏ) అంటే నేషనల్ సెక్యూరిటీ యాక్ట్
సి. యూఏపీఏ అంటే అన్‌లాఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ యాక్ట్
డి. ఎంఐఎస్ఏ అంటే మినరల్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్
ఎ) ఎ, బి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, బి, సి డి) ఎ, బి, సి, డి

133. 1985లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం రూపొందించిన TADA చట్టాన్ని ఏ ప్రధాని కాలంలో రద్దు చేశారు?
ఎ. 1990లో – వి.పి సింగ్
బి. 1995లో – పి.వి నరసింహారావు
సి. 1997లో – HD దేవేగౌడ
డి. 2001లో – అటల్ బిహారీ వాజ్‌పాయి

బి. ఈ చట్టాన్ని 1971లో ఇందిరాగాంధీ ప్రభుత్వం రూపొందించింది
సి. ఈ చట్టాన్ని ప్రయోగించినప్పుడు ప్రాథమిక హక్కుల రక్షణకు న్యాయస్థానాలు 'రిట్స్' ను జారీ చేస్తాయి
డి. ఈ చట్టాన్ని 1978లో మొరార్జీదేశాయ్ ప్రభుత్వం రద్దు చేసింది
ఎ. ఎ, సి, డి సరైనవి
బి. ఎ, బి, డి సరైనవి
సి. ఎ, బి, సి, డి సరైనవి
డి. ఎ, బి, సి సరైనవి

135. COFEPOSAను విస్తరించి రాయండి.
ఎ. Conservation of Foreign Exchange and Prevention of Smuggling Activities Act
బి. Controversary of Foriegn exchange and prevention of Smuggling Activities Act
సి. Commercial Foriegn Exchange and prevention of Smuggling Activities Act
డి. Copper Financial Exchange and popular of Similar Activities Act

సమాధానాలు

112. సి	113. ఎ	114. డి
115. బి	116. సి	117.ఎ
118.డి	119.బి	120.ఎ
121.డి	122.ఎ	123.బి
124.ఎ	125.డి	126.బి
127.ఎ	128.డి	129.డి
130.బి	131.ఎ	132.సి
133. బి	134